

# గతం వద్దు

పూడిపెద్ది లక్ష్మీనాధ్

తిరుపతిలో వలె పొడవైన క్యూ వుంది—నేను వెళ్ళబోయే బస్సుకే అనుకుంటా! వుసూ రు మంటూ అప్పుడే ఆఫీసు మెట్లు దిగి ఎదురుగా వున్న బస్ స్టాప్‌వైపు చూస్తుంటే కనపడిందా క్యూ — ప్యూ!

"బాబూ, స్క్వాష్ బాటిల్ అడిగారు. తీసుకెళ్ళారు కాదూ?" నవ్వుతూ ప్రశ్నించేడు ప్రక్కనున్న షాపు యజమాని. ఈయన పేరేమిటో జ్ఞాపకం లేదుగాని — మనిషి మాత్రం గమ్మత్తుగా వుంటాడు. మా హిస్టరీ మాష్టారు చిన్నప్పుడెపుడో అన్నగుర్తు —"భూమి గుండ్రంగా వుంటుంది" అని. అదెంత వరకు నిజమో కాని, యీ శాస్త్రీ మాత్రం గుండ్రంగా వుంటాడు. మనిషి మఠం వేసి కూచ్చుంటే చాలు — మరీ తమాషాగా బంతిలా వుంటాడు. "కేలండర్ తీసుకెళ్ళండి" అని వో పొడవాటి కేలండరు తీసి యిచ్చాడు. వెధవ — వీడూ వీడి మర్యాదానూ — అతివృష్టి — అనావృష్టి! (గుంటూరు కృష్ణా వరదలు — రాయలసీమ కరువుల్లాగా) మొన్న నిర్మొహమాటంగా అడిగేశాడు. "ఆ బిస్కెట్ పాకెట్ తీసికెళ్ళారు. డబ్బులు యిచ్చేరు కాదు!" అని. ప్రతీ రోజూ క్రొత్తే వాడికి. నెలజీతం అందుతేగదా యిస్తాను. వాడు గొంతుక్కి వలయైన చేంతాడు తెచ్చుకుని (సిల్కు తాడైనా నాకు అభ్యంతరం లేదు) ఉరి పెట్టుకున్నా నెల మధ్య డబ్బుయివ్వలేను. వద్దన్నా నెలాఖరుకు పారేస్తాను. ఈ విషయమే చెప్పానుకూడా వాడికి! అన్నట్టు రేపేకదూ మా పే—డే! అందుకూ ఈ మర్యాద — వీడూనూ!

స్క్వాష్ బాటిల్ తరువాత తీసుకుంటానని చెప్పి క్యాలెండరు పట్టుకుని మెట్లుదిగాను.

ఈలోగా రెండు బస్సులు వెళ్ళిపోయాయి. క్యూ తగ్గుతుందేమో అనుకుంటే యిదివరకటి కన్నా రెండింతలైంది. గబగబా నడిచి వెళ్ళి నిలబడ్డాను క్యూలో! మనుష్యుల జూలో!

నా వెనకనే వచ్చి నిలబడ్డాడు మా డిపార్టుమెంటు ఇన్‌ఛార్జి! వాడ్నిచూస్తే కొంచెంజాలి— ఎక్కువ కోపం! అసలు ఆఫీసులో చాలా మందికి ఆయనగారిమీద అమావాస్యనాటి వెన్నెలంత అభిమానం దుమ్ముపట్టిన కళ్ళజోడు తుడుచుకొనే ఓపికకూడా లేదు కామోసు — చేత్తో తడువుకుంటూ నవ్వుతున్నాడు నన్నుచూసి లోపల ఏమున్నా ఒకసారి పలకరించకపోతే బాపుండదు. బాపుండకపోవటమేమిటి — రేపు ఆఫీసులో "తధిత్తోం!" అని శివతాండవం తధ్యం మళ్ళ. మళ్ళ యిన్‌డైరెక్టుగా దెబ్బలు కాకిమీదో—పిచుకమీదో పెట్టి ఏనుగు—సింహం— పెద్దజంతువులై పోతాయి.

"ఏం—సార్! యింకా వెళ్ళలేదేం?" అని అడిగాను. మా కన్నా ముందే బయలుదేరి పోయారు యివాళ ఆఫీసునుండి.

నవ్వుతూ జవాబు చెప్పేడు—"మా స్నేహితుడు కనబడ్డాడు. మాట్లాడుతూ వుండిపోయాను" — వీడినవ్వు బంగారం (14 కేరట్లు) గానూ! మామూలుగా వుంటేనే బాగుంటుంది, చిరునవ్వు చాతకాదేమో — అన్నిటికీ వికృతంగా నవ్వుతుంటాడు. కొత్తల్లో మురిసిపోయేవాడ్ని. నేనంత హాస్యంగా మాట్లాడుతున్నానేమోనని! తరువాత ఆ సందేహం మా కొలీగ్ తీర్చేశాడు — "ఆయనగారి వాటమే అంత — నీ ఛలోక్తుల ప్రతిభకాదు"—అని!

"చేతిలోది ఏమిటో?" అని అడిగాడు నా చేతిలో వున్న క్యాలెండరువైపు చూస్తూ—అబ్బ! అచ్చు క్వొశ్చెన్‌మార్కు ఫేసూ — వీడూ — ఎలా వున్నాడో? మరి ముఖం తిప్పదేంటి — జవాబు చెప్పేవరకు "క్యాలెండరండి. మన పేరడైజ్‌షాప్ వాడు యిచ్చాడు" అన్నా.

"వెధవ నాకు యిచ్చాడు కాదే! అడుగుతే యింకా రాలేదని కూడా అన్నాడు" అక్కసు వెళ్ళబోసుకున్నాడు.

"యివాళేవచ్చి వుంటాయి" అని మాట సర్దేసు — లేకపోతే మర్నాడు వెళ్ళి ఆ "బంతి" మీద పడతాడేమోనని!

"అదే అయ్యుంటుంది. లేకపోతే ఆ భీమయ్య నాకు యివ్వకుండా వుంటాడా?" అన్నాడు మళ్ళీ నవ్వుతూ— తన విలువకు తనే మురిసిపోతూ!

వీడు వలంగా లేడూ? వాడ్ని 'భీమయ్య' అని ఎగతాళి కూడానా?

ఈ లోగా బస్‌వచ్చి ఆగింది. ఖాళీగా వుందని కాదు— ఆ బస్ ఆగిన అర్థం రూలు ప్రకారం ఆపాలి. ఆపాడు. సరిగ్గా నా ముందువాడు ఎక్కేసరికి చెయ్యి అడ్డుపెట్టేశాడు కండక్టర్. నాకు భయంవేసింది. మామూలుగా అయితే మరో బస్ గురించి వుండే వాడ్ని చిరాకుపడుతున్నాసరే—కాని యిపుడు యెలా వుండటంయీ 'ఘటం' తో! నవ్వులూ— వీడూనూ! చచ్చేమే!

"చాలా అర్జంటు పనుందండి. వెళ్ళాలి. ప్లీజ్" కావలిసినంత జాలి (జాలీ కాదు) గా అడిగాను.

"నీకేమిటోయ్ పని— వంటరివాడివి— వెళ్ళి రూముకి యిప్పటినుండి ఏం చేస్తావ్?" వెనక నుండి అంటున్నాది ఆ 'ఘటం'

వీడికెలా ? 'నోర్మయ్' అందామనుకున్నా కాని అనలేదు. కండక్టర్‌ది దయాపూరితమైన గుండె అయివుంటుంది. 'ఒక్కరికే చోటు' అన్నాడు నన్ను వదల్తూ— ఈల వూదుతూ !

బస్ కదుల్తుంటే బయటకు తొంగిచూశా— తలుపుకు వున్న కిటికీలోనుండి— ఆ ఘటం కోపంగా చూస్తున్నాది నా వైపు— బస్ వైపు ! 'యిపుడు నవ్వడేం— మరి ?" అనుకున్నాను.

నాల్గు (స్కేలు: ఒకటి — వంద) మెతుకులు తిని హోటలు బయటపడ్డాను. రూమ్ హోటల్‌కు దగ్గరే ! యిదో పెద్ద నష్టం—. స్నేహితు లెవరు వచ్చినా కాఫీ యిప్పించమని చంపడానికి ! రూమ్‌కు చేరుకొనే సరికి ఎవరో పలకరించి నట్టయి వెనక్కు— తిరిగి చూశాను. పక్కింటి అబ్బాయి (పక్షిరాజావారి చిత్రానికి పులింగమా ?) బి. ఏ. మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఎపుడూ— ఏదో ఒక హడావుడే !

"ఏమండీ— ఏమిటా క్యాలెండరు? ఆత్ర తగా అడిగాడు. నేనే చూడలేదు బొమ్మ అప్పటి వరకు.

"అబ్బ! బలే —ఎంత బాగుందండి— ఏమండీ —ప్లీజ్— నాకివ్వరూ?" దీనవదనంతో అబ్బాయి ఉరఫ్ కుర్రాడు అభ్యర్థన.

బ్రిటానియా క్యాలెండరు అది. ఏదేనా సాధారణ క్యాలెండర్లు . ఎప్పుడైనా తెస్తేనే పట్టుకు పోతుండేవాడు. ఈ బొమ్మ వదుల్తాడా? తీసుకు పొమ్మన్నా? పరీక్ష ప్యాసుఅయినంత సంతోషించాడు. "థాంక్స్" చెప్పి పరుగెత్తుకుంటూ పోయాడు.

తలుపుతీసి రూము లోపలకు పాదంవేశాను. అలవాటు ప్రకారం చెయ్యి ("డూ" కాదు "హాండ్!") కుడివేపు గోడపైకి వెళ్ళింది.


# గతం వద్దు

చీకటి తోకముడిచి— ఓటమిని ఒప్పుకొని మరీ పారిపోయింది నా గదిలోనుండి. షర్ట్‌విప్పి స్టాండుకుతగిలించి ప్రక్కనున్న నిలువాటి అద్దం ముందు నిలబడ్డా. భీముడు—ఘటోత్కచుడు—వేషాలకు సరిపోయేంత ప్రతిబింబం కనపడింది. యిది తప్పుడు అద్దంఅని నాకు తెలిసినా— రోజూ అలా నిలబడటం ఒక అలవాటుగా అయిపోయింది. లేకపోతే ఏదో నేరం చేసినంత బాధ అనుభవిస్తాను. ఈ అద్దం యీ యింటి యజమానిది. యిదేమిటి ఈ రూములో యింతభాగం ఆక్రమించేస్తున్నాది— తీసేద్దామనుకున్నా— కాని ముందే చెప్పాడాయన—అద్దెకిచ్చేముందే !" ఇది పాతకాలంనాటిది. ఆ స్థలంనుండి కదపడం మా కిష్టంలేదు. పూర్వం యిందులోకి దిగిన బామ్మగారు—కాలేజీ కుర్రాళ్ళు—అంతా ఈ నియమానికి ఒప్పుకునే దిగారు. అందుకు మీ కిష్టమైతేనే దిగండి" యింకా అన్నాడు యజమాని "రాత్రి పదిదాటాక లైటు వెలగకూడదు".

"వెలుగుతే?" ఎదురుప్రశ్న వేశాను.

కోపంగా చూశాడు నా వైపు. వెంటనే నాలుక్కరుచుకున్నా నా తెలివతక్కువ ప్రశ్నకు. కోపంవచ్చి అతను అద్దెకివ్వనంటే చావాలి. ఇంజినీర్లకు వుద్యోగం దొరకడం సమస్య కాదేమో కాని — యిక్కడ అద్దెకొంప దొరకడం అంతకన్నా జటిలసమస్య. కష్టం + పలుకుబడి + అనుభవం + సిఫార్సు + డబ్బు — యిన్ని కూడితేకాని ఒక యిల్లు దొరకదు.

"ఏమండీ!"




వెనక్కితిరిగి చూశా. ఆ కుర్రాడే బి. ఏ. కుర్రాడు.

"ఊఁ— ఏమిటి సంగతి?" నవ్వుతూ ప్రశ్నించాను. మళ్ళీ ఏదో హడావుడి! బాగా కుర్రతరహా వుంది. చిలిపితనం— అమాయకత్వం వున్నాయి.

"ఒక్క పది నిముషాలు మీరు స్పేరు చేయాలి నా కోసం" అన్నాడు అనుమానంగా నేను కాదంటానేమోనని. నాకూ వూసుపోవడం లేదు. "ఏమిటి చెప్పవోయ్ — పది నిముషాలేమిటి పది గంటలయినా (అపుడు టైము తొమ్మిది ఏభై కాదు) ఫరవాలేదు." అన్నా చచ్చేం! నిజంగా పదిగంటలు బోరు కొడతాడేమో?

"అబ్బే—అంత సేపెందుకండి? మీరు నాకో చిన్న సహాయం చేసిపెట్టాలి మరేంలేదు" అబ్బాయి నసుగు"

"ఇదిగో మిస్టర్! నీ కేమిటి కావాలో సూటిగా అడుగు. మరేంలేదు— మరేం వుంది. కాదు — అవును అని అమ్మాయిల్లా మొహమాటపడకు" నవ్వుతూ మందలించా.

వాడికేమీ యిది పట్టి సట్టులేదు. నవ్వుతూ అంటున్నాడు" అవునండీ — అమ్మాయిసంగతే— మనవీధి చివర "లత" వుంది చూశారు — ఆ అమ్మాయి"

"లత! అంటే టైపిస్ట్ లత?" అనుమానంగా అడిగేను. ఆ అమ్మాయిని ఏ. ఎస్. డి. ఎఫ్. అనికూడా పిలుస్తారు.

"అవునండి. ఆ అమ్మాయే!"

"అవుతే—ఏం? ఏం జరిగింది ?"

"ఊ హూఁ — నాకూ తెలియదు దాన్ని అలా అంటారని. నేను మామూలుగా ఆ అమ్మాయి వైపు చూసి యివాళ అనుకోకుండా నవ్వాను. మా ఫ్రెండు — శేషుగాడు— వాడు చెప్పాడు అదే "లవ్" అని— కాబట్టి నేను వెంటనే లవ్వించాలని — అనుమానంగా వుంటే ఎవరినైనా పెద్దవాళ్ళను అడగమని కూడా అన్నాడండి!

చదువుకు — లోక జ్ఞానానికి — సంబంధం చాలా తక్కువ గదా అనుకున్నాను.

"అయితే — యిలాంటి విషయాలు అడగటానికి నేనేనా దొరికింది ?" ఆ మాత్రం అనకపోతే మర్నాడు రాత్రిళ్ళ వీధులు తిరగడాని క్కూడా ఆహ్వానించవచ్చు.

"అబ్బెబ్బె —మీరు మరోలా అనుకోకండి. ఎవర్నిఅడిగేది చెప్పండి? అందుకని మిమ్మల్ని అడుగుతున్నా. నేను ఏం చేయాలి? అన్నట్టు ఈ విషయం ఎవరికీ చెప్పకండేం?" బ్రతిమాలుతున్నట్టు అడిగాడు.

చిరాకువేసింది నాకు ఈ కబుర్లు వినలేక. "చూడబ్బాయ్! మీ ఫ్రెండెవడో కథలు గట్రా చదివేవాడిలా వున్నాడు. వాడి మాటలు నమ్మకు. నిన్ను ఎగతాళి చెయ్యడానికి అలా అని వుంటాడు"అని చెప్పేశాను.

"లేదండీ —తర్వాత నేనే ఆలోచించి చూశా. వాడి మాటల్లో రైటు వున్నట్టనిపించింది."

ఎగాదిగా చూశా అతనివైపు. ఆపుకున్నా నవ్వు ఆగలేదు. నవ్వుతూనే అన్నా— "అలా అయితే రేపు సాయంత్రం నన్ను కలు. ప్రొసీజర్ అంతా చెప్తాను."

"ఆ అమ్మాయి రోజూసాయంత్రం పార్కుకి కూడా వెళ్తుందిటండి!"

అతనుద్దేశ్యం అర్థమయింది. ''అలాగే = పార్కులోనే కలుద్దాం! అన్నాను. పోనీ కుర్రాడ్ని నిరుత్సాహపరచడ మెందుకని.

రాత్రి నవల చదువుతూ పడుకుండిపోయాను. ఉదయం లేచీ లేవగానే ఆ బి. ఏ. కుర్రాడు మళ్ళీరెడీ! మళ్ళీ హడావుడి! యిదేమిటి — వీడిక్కాని వెర్రివిత్త లేదుగదా అనుకున్నా.

''సారీ సార్. మిమ్మల్ని ఉదయమే శ్రమ పెడ్తున్నాను."

"సరే—ఏమిటి శ్రమోపోద్ఘాతం?"

"నేను..."

"సాయంత్రం — 5 గంటలకు పార్కులో!" ప్రోగ్రాం చెప్పేశాను—మళ్ళీ ప్రశ్న వెయ్యనివ్వకుండా.

''లేదు సార్—నేను వూరికి వెళ్ళాలి అర్జంటుగా మా నాన్నగారితో యివాళ మధ్యాహ్నం పన్నెండు గంటల బండికి పెళ్తున్నా. సాయంత్రం పార్కుకి రాలేనని చెప్పడానికి వచ్చాను.

నవ్వులోపల దాచుకొని అన్నాను ''మీ నాన్నగారంటే అంత భయమవుతే ఎలా? యివాళ ఊరికి వెళ్ళడం కాన్సిల్ చేసీలేకపోయావా? యీ మాత్రం ధైర్యం — త్యాగం — చెయ్యలేకపోతే నువ్వేం ప్రేమిస్తావ్."

''అదేమిటి? ప్రేమించేవాళ్ళు ఊళ్ళకి వెళ్ళరేమిటి?" ఫేసు అమాయకంగా-కంగారుగా పెట్టి ప్రశ్నించేడు.


దీనికి నే నేం జవాబు చెప్తాను — నవ్వడం ఎలానూ చేశాను. యింకేం చేయను? క్రిందకి పడుతున్న వెంట్రుకలు తలమీదకు సరిచేసుకుంటూ—నా వైపు చూస్తూ నిలబడ్డాడు

"సరే—మరోసారికి చూసుకుందాం" అన్నాను సానుభూతి వ్యక్తపరిచే ధోరణిలో — పరీక్షపోతే సప్లిమెంటరీలో చూసుకుందాం అన్నట్టు.

''సరే సార్! నేను వెళ్తాను. మీ సలహాలకు ధన్యవాదాలు. ఎప్పటికైనా అవన్నీ పాటిస్తాను" భక్తుడు పూజా నియమాలు పాటిస్తానన్నట్టు చెప్పేడు భక్తిగా.

ఇంతకూ ''లత'' ఈ అబ్బాయిని ఎలా అకట్టుకున్నదో కదా అనుకున్నాను. "తా వలిచింది జమున — తా మునిగింది గేంజస్" అనే నా కొలీగ్ మాటలు గుర్తుకొచ్చాయి.

నేను బట్టలు వేసుకుని బయటపడే సరికి



దున్నలతో వ్యవసాయం ఫొటో : శైలజా అలంకార్, బెల్లంపల్లి

తొమ్మిది గంటల నలభై నిముషాలైపోయింది. ఊс! యివాళ మళ్ళీ ఆ "ఘటం" గారి ధుమ ధుమలు, విస విసలు, రుస రుసలు." నాకు అపుడపుడు తెగ కోపం వచ్చేస్తుంటుంది. నాకనే మాటేమిటి— మా అందరికీనూ. మా కొలీగ్ చెప్పినట్టు సినిమాలో జరాసంధుణ్ని చీల్చినట్టు మా 'ఘటాన్ని' చేస్తే (ఎవరేనా?) బావుంటుందనిపించె క్షణాలు కూడా లేక పోలేవు.

హోటల్నుండి బయటపడే సరికి సరిగ్గా పది గంటలయింది. పూర్తిగా కొంప మునిగి పోయింది. క్యూ! "నీ జీవితంలో నీ కెపుడూ సజావుగా బస్సు దొరకలేదు కదరా! బస్సనే మాటేమిటి— ఏదీ దొరకలేదు" నా మనస్సు అరిచింది ప్రతిధ్వనించింది. పాత స్మృతులు సినిమా రీళ్ళలా గిర్రున తిరిగాయి 'ఎందుకు దొరకలేదు? నేను ప్యాసయిన డిగ్రీ నేను ఉద్యోగంకోసం యింటర్వ్యూకు వెళ్ళేసరికి— సరిగ్గా సమయానికి— దొరికిందిగా" అన్నా— జవాబిచ్చేననుకోవచ్చు కూడా. కోపం వచ్చినట్టుంది "ఏడిసినట్టేవుంది. అక్కరలేదు కాబట్టి అది అలా వచ్చేడిసింది. ఆ వుద్యోగానికి డిగ్రీ అక్కరలేదు. అది ఉండడంవల్ల యింకా ఆలోచించి, ఆలోచించి యిచ్చారు నీకీ వుద్యోగం." యీ మారు పైస్థాయిలో అరిచి చెప్పింది అంతరాత్మ. ఆశ్చర్యంగా వుందే! యీ పేరు ఎక్కడో విన్నట్టున్నాను. అవును— మర్చే పోయా. నేను ఎపుడూ మాట్లాడేది దీనితోనేగా. పరాత్మతో అయితే యిబ్బందులుండవచ్చేమో? అంతరాత్మతోనైతేనే సేఫ్.

బస్ వచ్చింది నేను ఎక్కాను. బస్ కదిలింది. ఏమిటో — రన్నింగ్ కామెంటరీ లా వుందికదూ? అదే గమ్మత్తు. "జీవితం—హార్లైఫ్ అంతా యింతే" అర్థం — అవసరం లేని జీవితం'' నన్ను నేను దూషించుకున్నాను. ఆ హక్కు నా కుంది.

ఎపుడూనూ—యిపుడు మరీనూ! ఏమంటే మనకు స్వతంత్రం వచ్చింది కనుక. అన్నంతినడమేనా మరిచిపోతానేమో కాని యీ విషయాన్ని మరిచిపోతానా? "వెధవాయ్! ఆ "ఘటం" కి ఏమిటి జవాబిస్తావు? ఆలోచించుకున్నావా?" "థాంక్స్ టు అంతరాత్మ! మళ్ళీ ఆలోచనల్లో పడ్డా—జవాబేమిటిద్దామా అని.

ఇంతలో దిగవలసిన జంక్షన్ వచ్చింది. గబగబా బస్దిగి ఆఫీసువైపు నడిచాను. "బంతి" నవ్వుతున్నాది, "నమస్తే!" అంది. "యిస్తాలేరా భూమీ! యివాళ బాకీతీరుస్తాలే ఎందుకు ఈ నవ్వులూ?" అనుకున్నా మనసులో! జీతాలరోజు యివాళ-మరిచిపోలేదు —లేను.

ఆఫీసులోఅడుగుపెట్టాను. పదిగంటల ఇరవై నిమిషాలైంది. మా కొలీగ్ ఒహడు(నాకునీతులు

ఉచితము ఉచితము ఉచితము

**తెల్లమచ్చలు**

పేరొందిన మా ఆయుర్వేదిక్ మందుతో తెల్లమచ్చలు, యితర అన్ని చర్మ వ్యాధులు గల అనేక మంది రోగులకు నయమైనది. ఏడు రోజులలో మచ్చలు రంగులు మారును. తరువాత మానిపోవును. ఒకబుడ్డి మందు ఉచితము. మోసకారుల గురించి జాగ్రత్త, ఒకసారి వాడిచూడండి.

Prakash Avurved Bhavan (85)
P. O. KATRI SARAI (Gaya)

# గతం వద్దు

చెప్తుంటాడు- వాడుకాడు. వాడి (పక్కవాడు) చూస్తున్నాడు నన్ను దూరంనుండి నన్నుచూసి వాచీవైపు చూశాడు. మళ్ళీ తలపంచుకుని నవ్వుతున్నాడు. నాకు బలేకోపం వచ్చింది. "వీడి తనిఖీ ఏమిటి మధ్య-లేటుగా వస్తే వీడు వాచీలో చూడటం- నన్నుచూడటం-నవ్వటం- ఎన్నోసార్లు చెప్పానుకూడా- అలావద్దు తప్పు అని! వింటేనా! నువ్వుకూడా అలాచేయి చేత నవుతే అన్నట్టు. చూడాడు నావైపు బదులుగా. నేనూ అలాగే చేద్దామనుకున్నాను. కాని అది అనుకోవడంతోటే ఆగిపోయింది. నేను ఎప్పుడూ టైముకి రావటం జరగదు- జరిగినావాడు లేటుగా రావడం అవదు- రెండూఅయినా నాకు జ్ఞాపకం వుండి చావదు.

సీటులోకూర్చోబోతుంటే "మిమ్మల్ని లోపల పిలుస్తున్నారు సార్!" తూరీగల్లాటి మీసాలు- వీడు వెంకుగాడు ప్రత్యక్షమయ్యాడు. యిలాంటి పిలుపులకు అదేమిటో గుత్తపుచ్చుకున్నట్టు వీడే వస్తుంటాడు. "అవునుసార్- హోటలులో భోజనం లేటయింది." అని చెప్పేస్తాను — ఏం? లేటుగా వచ్చేవేమని అడుగుతే!

"ఎందుకు హోటల్లో భోజనం లేటయింది?" ఘటం ప్రశ్న వేస్తుంది.

"సర్వర్లు త్వరగా సర్వించలేదు."

"ఎందుకు సర్వించలేదు?" మళ్ళీ ఘటం ప్రశ్న — హాయాజ్‌ది స్టేషన్‌మాష్టర్ కథలాగ!

వెంకుగాడు మళ్ళీ జ్ఞాపకం చేశాడు. నేను లేచి ఆయనగారిని కలుసుకోడానికి బయలుదేరా. దొంగని తీసుకెళ్ళేటప్పుడు పోలీసు నడిచే పోజులో నడుస్తూ వచ్చాడు వెంకుగాడు. వీడి అసలుపేరు "వెంకట్‌రావు." కొంతమంది "వెంకన్నా" అని — మరికొంతమంది "రావు" అని పిలిచేవారట, ఎలిమెంటరీ స్కూల్లో అరిగిన గ్రామఫోను రికార్డులా చదివిన క్లాసే మళ్ళీ చదివిన రోజుల్లో తర్వాత ఆ మధ్య ఒక సభచేసి, ఆ పేరును కుదించి, ఉద్యోగానికి సరిపోయేటట్టు గౌరవం పోకుండా వుండేటట్టు, సులభంగా పిలవగల్గేటట్టు సరిపోయేలా "వెంకు" అని పేరు స్థిరపరిచారుట అని ఒక చిన్న కథలాగ చెప్తుంటాడు. అంతా వాడి పేరు గురించి — దాని పుట్టు పూర్వోత్తరాలగురించి పత్రికే అయినట్టు.

"నమస్కారమండీ."

చేతిలోవున్న క్యాలెండరు (బంతిదగ్గర వస్తే సుంటుంది) బల్లమీద పెడ్తూ "ఘటం" నవ్వుతున్నది. నాకు ఆశ్చర్యం వేసింది. ధుమ ధుమ లాడే ధూమకేతుముఖం చూస్తాననుకుని వెళ్ళిన నేను, చిరునవ్వు — పొరపాటు ఉత్తనవ్వే కన బడే సరికి చెప్పలేనంత ఆశ్చర్యపోయాను.

"నీకు ఒకవార్త" ఓరగా నావైపు చూస్తూ అంది ఘటం.

ఏమిటో అది — అంతుచిక్కడంలేదు. అంతా అయోమయంగా వుంది.

"మేనేజరుగారు బయటకెళ్ళారు. నీకిది యిమ్మన్నారు. నీకు ట్రాన్స్‌ఫర్ అయింది. యివాళ రాత్రే బయలుదేరి డ్యూటీలో అక్కడ జాయిన్ కావాలి."

ఇపుడు వాతావరణం పూర్తిగా బోధపడింది. పరిస్థితులు అర్థమయ్యాయి. ఆలస్యంగావచ్చినా ఆ ముఖంలో ఎందుకు నవ్వు కనపడిందో అర్థమయింది.

"మంచి వూరే! యిల్లుచవకగా దొరుకుతుంది. దినుసులన్నీ చవకే!"

"నేనుకూడా నీకు చవకే!" అనుకున్నాను మనసులో — పైకంటే యింకా చవకైపోతానేమో ననే భయంగలవాడినై!

"మొత్తానికి అదృష్టవంతుడి వయ్యావు నువ్వు. యింత ఛాన్సు ఎవరికీ రాదనుకో!

"అవును. ఏదో మీ దయ వల్లనాకే వచ్చింది" ఉండబట్టలేక అనేశాను.

"దానికేముంది" అంటూ—"నువ్వు వెళ్ళిపోవడం మా కందరికీ కొంచెం విచారంగానే వుందనుకో!" సానుభూతి చూపిస్తున్నాది "ఘటం".

మా కొలీగ్స్ అంతా ఎవరి మోతాదులో వారి వారి విచారాన్ని తెలిపారు. ఉత్తరాలు మాత్రం వ్రాయడం మరిచిపోకూడదూ అని నేను బోర్ ఎత్తేవరకు చెప్పారు. జీతం అందుకున్నాను. అన్నిరూపాయనోట్లే "వదులులేవా?" మా కేషియర్‌ని అడిగాను, బుర్ర మూడుమూడుగులు యిటూ అటూ త్రిప్పాడు నోటితో లేవనక— వెంకుగాడు నావైపే చూస్తున్నాడు. బక్షీష్ కావాలేమోవాడికి. పాపం యింతమంచి కబురు వీడిద్వారానే తెలిసిందిమరి.

మర్యాదలకేమీ లోటుచేయకుండా సాగనంపేరు నన్ను మా వాళ్ళంతా. మెట్లన్నీదిగి 'బంతి'తో కలిశాను. డబ్బులుయిస్తుంటే అడిగాడు న్యూస్ డీటేల్ గురించి వాడిఆఖరి కోరికతీర్చి, దానివెల చెల్లించి బయటపడ్డాను.

రాత్రి పదిగంటలకల్లా స్టేషన్ చేరుకున్నాను. ఆ బి. ఏ. కుర్రాడు తోడువచ్చాడు. తన ప్రయాణంగురించి చెప్తున్నాడు. హుషారుగావున్నాడు కూడా, పగలంతా అలసిపున్నా- వద్దన్నావిన కుండా స్టేషనుకు వచ్చాడు. దూరంగా మా "బంతి" కనబడ్డాడు. అతనుకూడా ఆరైల్లోనే ఏదోవూరు వెళ్తున్నాడట. ముగ్గురం టీత్రాగి బయటకువస్తుంటే "మా ఇన్‌చార్జి" కనబడ్డాడు. చచ్చేం! యిదేమిటిఅనుకున్నా. సరాసరిమావైపే వచ్చాడు. చేతిలో ఏదోపాకెట్ వుంది. అది నా చేతిలో పెట్టాడు. కరచాలనం చేశాడు. నాకు మతిపోయింది. ఏమిటీ వీడ్కోలు అనుకున్నాను. ఘనంగా వీడ్కోలు ఆ యిచ్చారు —పాపం— ఆ ముగ్గురూ!—మా కొలీగ్స్ ఎవ్వరూ స్టేషన్‌కు రాలేదన్నలోటు కనబడలేదు. ఏదైనా చెప్తాడేమో చూశాను మా "ఇన్‌చార్జి" ఏం చెప్పలేదు. ఏమాటమాట్లాడలేదు. ఆశ్చర్యం— ఆనందంలో నుండి తేరుకొనేలోపల— రైలుబరువుగా— నిశ్వాసలతో స్టేషను విడిచిపెట్టింది.

నాలో నేనే ఆలోచిస్తూ కూర్చున్నాను.

ఆ బి. ఏ. కుర్రాడ్ని లవ్‌విషయంలో ఎలా ప్రొసీడవాలో చెప్పాను.

ఆ షావుకారు రెండవక్లాసు (అతని విద్యార్హతకాదు) పెట్టెలోఎక్కాడు. పెద్దవాడివి అవుతావులే— పో! అనిచెప్పాను.

మా ఇన్‌ఛార్జికి నమస్కారం చేశాను. తిరిగి అతను ఆశీర్వదించాడు.

అతని కళ్ళల్లో ఎక్కడో ఒక నీటిబొట్టు దాగి వుండటం యిపుడు జ్ఞాపకం వచ్చింది. నేనుకాని అతన్నిఅపార్థం చేసుకున్నానా అన్నఅనుమానం మొట్ట మొదటిసారిగా వచ్చింది.

"WHEN NATURE FAILS"
పొడుగు పెరగండి
(2 అం. నించి 6 అం. వరకు గ్యారంటీ)
ప్రపంచ ప్రఖ్యాతిపొందిన మా "హైటెక్స్" Hytex ఔషధం ఉపయోగించి మీరు గ్యారంటీగా 2 నుంచి 6అంగుళములవరకు పొడుగుపెరగగలరు. ఏ వయస్సులోవున్నా పరవాలేదు. స్త్రీ.పురుషులు పుచ్చుకోవచ్చు ఒకఫియల్ వెల (20 Tabs) రూ. 3-75 పోస్టేజి అదనం.
తెల్లజుట్టును పోగొట్టి యవ్వనవంతులుగాచేసే ఈతైలం మరెక్కడా దొరకదు.
మా నిరపాయకరమైన సువాసనగల 'బాల్‌కాలాతేల్' (BAL KALA TEL) తెల్ల వెంట్రుకలు శాశ్వతంగా వేళ్ళతోసహా నల్లబడేలా చేస్తుంది. ఒకఫియల్ వెలరూ. 3-00p. పోస్టేజిఅదనం3ఫియల్స్ వెలరూ. 7-50p. ఉత్తరములుఆంగ్లంలోవ్రాయండి
M/S. UNITED COMMERCIAL CO.
(Beat No. 29 A.W.V/3
Flat Door NO. 8883
AMBALA CANTT N. India

ఫుట్‌బాలుని తన్నినట్టు అటూ— యిటూ ఐదారుఏళ్ళపాటు నన్ను ట్రాన్సఫర్లు చేశారు. సహనం పరీక్ష చేశారు. ఈ పీరియడ్‌లో నాలో కల్గిన మార్పులు— ఒక అమ్మాయికు భర్త నయ్యాను— ఒక అబ్బాయికి తండ్రి నయ్యాను. జీవితంలో ఏకాంతానికి స్వస్తి చెప్పవలసినందుకు — కాంతతో కాపురం చేస్తున్నందులకు గర్వించాను. నాకూ బ్రతుకుమీద మోహంపుట్టింది. పెద్దవాణ్ణిఅవాలని ఆశించాను "రైటో" అన్నారు మాఆఫీసువాళ్ళు. తిరిగి నన్ను ప్రమోషన్‌మీద ఆ వూరిలో వేశారు.

మొదటిరోజు హోటల్‌లో దిగాము. ఒకప్పుడు నేను పని చేసిన వూరికి ప్రమోషన్ మీదరావడం గర్వంగా తోచింది. స్నానం, జ్ఞానంముగించి— ఫలహారంచేసి రెండడుగుల్లో క్రొత్తగా వెలసిన "ఇందిరా పాన్ షాపు"లో విల్స్ సేవించాను. పేరుకు పాన్‌షాపు అయినా, ఎమెస్కో పుస్తకాల మొదలు సైకాలజీ పుస్తకాలవరకు, ఆముదం మొదలు అత్తరువువరకు అక్కడ దొరుకుతాయి. ఆఫీసులో జాయినింగ్‌రిపోర్టు యివ్వడానికి ఈచిన్ని సన్నాహాలతో బయల్దేరాను.

బస్ క్యూ కనబడింది. ఇదివరకటి విషయాలన్నీ జ్ఞాపకం వచ్చాయి. అయితే యిపుడా క్యూని చూసి భయపడటం లేదు. నవ్వొచ్చింది నవ్వాను. ప్రక్కనుండి పోతున్న అమ్మాయి చుర చురా నావైపు చూసి వెళ్ళిపోయింది. విషయం అర్ధం చేసుకుని టాక్సీ పిల్చి ఎక్కాను.

టాక్సీ దిగి— వానికి డబ్బులిచ్చి పంపివేసి మా ఆఫీస్ ఎదురుగా నిలబడి సంతృప్తిగా చుట్టూ చూశాను. ప్రక్కన "బంతి" దుకాణం కనబడింది. చాలా పెద్ద షాపు అయిపోయింది లుప్పుడు. డిపార్టుమెంటల్ స్టోర్సు చేశాడు. "భూమి!" అదిగో — నన్ను చూసి గుర్తుపట్టినట్టున్నాడు నవ్వుతున్నాడు నమస్కారం పెట్టాడు. వీడి మర్యాదలకు ఆశ్చర్య పోయా. కుశల ప్రశ్నలు వేశా. "మీ దయవల్లే యింతవాణ్ణయ్యాను. అన్నట్లు మాట్లాడాడు.

సాయంత్రం వచ్చి కలుస్తానని చెప్పి ఆఫీసు మెట్లెక్కాను.

ఆఫీసంతా కొత్త వాతావరణంతో వుంది. తిన్నగా వెళ్ళి మేనేజర్ రూములో ప్రవేశించి కూర్చున్నాను— మేనేజర్ సీటుఎదురుగా. మేనేజర్ లేడు. వచ్చి మళ్ళీ ఎటో వెళ్ళినట్టున్నాడు. రూములో కూర్చొని బెల్ నొక్కగానే బంట్రోతు ఒహడు వచ్చాడు. క్రొత్త ముఖం! అనుమానంగా చూస్తున్న ఆ బంట్రోతుతో నేనెవరో చెప్పాను. నమస్కారం చేశాడు. అటెండన్స్ రిజిష్టర్ తీసుకురమ్మన్నాను. వాడు వెళ్ళి తెచ్చి యిచ్చాడు. పేర్లు చూశా. అంతా కొత్తవాళ్ళే— ఒక్క "మిష్టర్ వెంకు" వ్యూను తప్ప!

వెంకు ఏడీ? అని అడిగాను.

మేనేజర్‌గారితో బయటకెళ్ళాడని బదులు చెప్పాడు. సిగరెట్‌పేకెట్ ఒకటి తీసుకురమ్మని డబ్బులిచ్చి వాడిని పంపించాను. వెంకు ఒక గంట తర్వాత వచ్చాడు. సంతోషంగా నమస్కారం పెట్టాడు నన్ను చూసి. ఎంతో సంబరపడి పోతున్నాడు.

"మేనేజర్ గారు ఏరీ?" అని అడిగాను.

"భోజనం కెళ్ళారు. నన్ను ఆఫీసుకి పొమ్మన్నారు" జవాబు చెప్పాడు.

నేనున్నపుడు — అపుడు "ఇన్‌చార్జి" గా వుండేవాడు— "ఘటం!" ఆయన్ని గురించి అడిగాను కుతూహలంగా!

ఆయనకేటండి— గతఏడాది కొత్తగా ఈ ఊరిలో ఎట్టిన లూమా కంపెనీలో పెద్ద పోస్టు దొరికినాది. పిల్లలకు మారేజీ మల్లా అయిపోనాది. దర్జాగా ఉన్నాడు."

"సర్వేజనా సుఖినో భవంతు" అనుకున్నా మనస్సులో.

సాయంత్రం తిరిగి హోటల్‌కు చేరుకున్నా. సుజాత డ్రెసప్ అయి రెడీగా వుంది. నేను కొంచెం రిఫ్రెష్ అయి— యిద్దరం టాక్సీ బాక్ సీటులో కూర్చున్నాం. సుజాత ఒడిలో మాపుత్రుడు పడుకున్నాడు. ఉదయం నుండి జరిగిందంతా చెప్పాను సుజాతకు. ఆ షాప్‌వాడు గొప్పవాడయిపోయాడని! అ ఇన్‌ఛార్జి ఘటం యిపుడు హాయిగా, పెద్ద ఉద్యోగంలో కులాసాగా వున్నాడని.

"మరి ఆ బి. ఏ. కుర్రాడు" అడిగింది సుజాత.

"నిజమే. ఎలావున్నాదో? మనిషి మనసు ఎదిగి వుండే వుంటాయి. అయినా యిపుడు వెళ్తున్నాముగా ఆ వీధి—యిల్లు చూసుకోడానికి కనుక్కుందాం"

పూర్వం నేనుండే రూముదగ్గర టాక్సీ అపి దిగాము. సుజాతకు నారూముచూపించాను. తాళం వేసివుంది. రూము ప్రక్కనుండి లోపలకు వెళ్ళాము. లోపల పెద్ద యిల్లు— యింటాయన వుంటున్నాడు. వసారాలో ఎదుపుగా ఆయవ కనబడ్డాడు.

"నమస్కారమండీ గుర్తున్నానా!" నవ్వుతూ చేతులు జోడించి అన్నాను.

ఆయన సందిగ్ధంలో పడ్డట్టున్నాడు. జ్ఞాపకం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ లోగా అతని భార్య బయటకువచ్చి చూసి గుర్తుపట్టింది నన్ను. భర్తతో చెప్పగానే ఆయన సంతోషంతో "రండి— రండి" అని మర్యాద జేశాడు. ఆవిడ సుజాతను లోపలకు తీసుకెళ్ళింది.

అరగంట తరువాత సుజాత బయటకు వచ్చి "బయల్దేరుదామండీ!"అంది"ఆఁ!" అన్నాను పరధ్యానంగా "వెళ్దామా?"అంది సుజాత మళ్ళీ."ఊఁ పద— వస్తామండి" అని నమస్కారం చేసి వచ్చి బయట వెయిట్‌చేస్తున్న టాక్సీలో ఎక్కాము. టాక్సీ నడుస్తోంది గానినేను ముభావంగా వుండడం చూసి సుజాత అడిగింది.

"ఏమిటలా వున్నారు? యిల్లు దొరికినట్టేనా? నాకు చూపించలేదేమిటి?"

"ఊఁ— యిల్లుదొరికింది. కాని— సుజా— నువ్వు చూడనక్కరలేదు"

"అదేమి— అలాఅన్నారు?"

"ఆ యింట్లో దిగడానికి నాకు మనస్కరించలేదు"

"ఏమో? కారణం?"

"ఆ యిట్లో ఆ బి. ఏ. కుర్రాడు వుండేవాడు"

"ఓ! ఆ అబ్బాయా! అయితే ఏం?"

భారంగా అన్నాను— "అతను చనిపోయాడు సుజా— ఒక అమ్మాయిని— లతని— టైపిస్టుని ప్రేమించి— ఆమె మరొకరితో లేచిపోయిందని తెలిసి సూయిసైడ్— ఆత్మహత్య— చేసుకున్నాడట. చెట్టంత కొడుకు పోవడంతో వాళ్ళ తల్లిదండ్రులు పిచ్చెత్తిపోయి ఆ యిల్లూ—ఆ వీధీ— వదిలి వెళ్ళిపోయారట. ఆ యిల్లు వద్దు సుజా? వద్దు!"

సుజాత అయోమయంగా నావైపు చూసింది.

"నాకు ఈ వూరితో పూర్వపరిచయం— సన్నిహితం వున్నది ముగ్గురు. షావుకారు— ఇన్‌చార్జి— ఈ బి. ఏ. కుర్రాడు యితనుకూడా బాగావుంటే ఎంతబావుండును సుజా! నేనుఎంత సంతోషించేవాడిని! చాలా ఘోరంగా పోయాడుట" చాలా బాధగా అన్నాను. సుజాత భయంగా నాదగ్గరకు జరిగింది.

ఇంతలో టాక్సీ ఒక్కసారి ఆగింది. పెద్ద యాక్సిడెంటు తప్పింది. ఎవరో యిద్దరు — పిచ్చివాళ్ళు— ఆడా, మగా నవ్వుకుంటూ ప్రక్కకు తప్పుకున్నారు. హోటల్‌ముందు టాక్సీఆగగానే, క్రిందకుదిగి, మనీపర్సు సుజాత కిచ్చి, బాబుని గట్టిగా అదుముకుని బాధగా లోపలికి నడిచాను—!

★